ప్రకాశం జిల్లా తేది:23.07.2024

జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ లను మరియు సర్కిల్ కార్యాలయమును ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐ.పీ.ఎస్., గారు.

స్టేషనులో పలు రికార్డులు తనిఖీ... నమోదైన కేసులపై ఆరా, పాత నేరస్థులపై నిత్యం నిఘా ఉంచాలి...దౌర్జన్యాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలి: జిల్లా ఎస్పీ గారు.

ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాల నివారణకు మరింత పటిష్ట చర్యలు తీసుకోవాలి

పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి టంగుటూరు, సింగరాయకొండ పియస్ లను మరియు యస్.కొండ సర్కిల్ కార్యాలయమును మంగళవారం జిల్లా ఎస్పీ గారు ఆకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్ ల పలు రికార్డ్స్ లను, పరిసరాలను పరిశీలించారు. పెండింగ్ కేసులు దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నదని ఆరా తీసి సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు ఎస్పీ గారు పలు సూచనలు చేసారు. స్టేషన్లో నిర్వహించే రికార్డ్స్ పెండింగ్ లేకుండా సక్రమంగా నిర్వహించాలన్నారు.

స్టేషన్ ల పరిధిలో గ్రామాలలో పోలీస్ అధికారులు పర్యటిస్తూ అక్కడి సమస్యలను పరిష్కరించి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, దొంగతనాలు, గొడవలు నివారణ కొరకు పాత నేరస్తుల, రౌడీషీటర్ లు కదలికలపై నిఘా ఉంచాలని, అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీపడవద్దన్నారు.

సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలపై, నూతన చట్టాలు, మాదకద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, పాఠశాలలు, కాలేజీల్లో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు ఎస్పీ గారు సూచించారు.

పోలీసు స్టేషన్ల లోని సిబ్బందితో మాట్లాడి వారి పని తీరు, వారు ఏ ఏ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు, అక్కడ ఏటువంటి పరిస్థితులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని, వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతిరోజు పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచాలన్ని వారానికి ఒకసారి శ్రమదాన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, మహిళలు/పిల్లలు సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పదించాలన్నారు.

జిల్లా ఎస్పీ గారు వెంట అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్.వి శ్రీధర్ రావు, సింగరాయకొండ సిఐ రంగనాథ్, టంగుటూరు ఎస్సై పున్నరావు, యస్.కొండ ఎస్సై శ్రీరామ్ మరియు సిబ్బంది ఉన్నారు.











AKASAM POLICE
POLICE
AYAKONDA



